# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.21-12-2018.**

## భార్యపై హత్య యత్నంకు ప్రయత్నించిన కేసులో భర్తకు 10 సంవత్సరాలు కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉయ్యూరు రూరల్ **పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.18/2014 సెక్షన్ 307, 498(ఎ) ఐ.పి.సి కేసులో** నిందితుడైన ఉయ్యూరు మండలం, ఆనందపురం గ్రామంకు చెందిన ముక్కు పూర్ణ చంద్ర రావు(52)పై ది.21.12.2018న మహిళా సెషన్స్ న్యాయస్థానంలో నేరం రుజువైనందున నిందితునకు 10 సంవత్సరాల కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి తోట్లవల్లూరు గ్రామానికి చెందిన ముక్కు మంగకు మరియు ఆనందపురంకు చెందిన ముక్కపూర్ణ చంద్ర రావు ఇద్దరు భార్యా భర్తలు వీరిద్దరు వ్యవసాయ పనులు చేసే సమయంలో ప్రేమించుకుని ఇద్దరు వివాహం చేసుకున్నారు తన భర్తకు మధ్యం త్రాగుడు అలవాటు ఉంది. వీరిద్దరికి ఒక పాప మరియు ఒక బాబు సంతానం తన భర్త త్రాగుడుకు భానిసై తనను మరియు పిల్లలన పట్టించుకోకుండా ప్రతి రోజు త్రాగి వచ్చి శారీరకంగాను మానశికంగాను ఇబ్బందులు పెడుతుండగా అతను పెట్టే భాదలు తట్టుకోలేక తన పుట్టిల్లు అయిన ఉయ్యూరు, ఓగిరాల గ్రామంనికి వెళ్ళి ఉండగ తన భర్త అక్కడికి వచ్చి కాపురానికి రమ్మని తోట్లవల్లూరులో ఉన్న ఇంటిని అమ్మ తనకు డబ్బులు ఇవ్వమని వేదిస్తుండగా ది.24.01.2014న ఉదయం 7 గంటలకు ఓగిరాల తన అమ్మ గారి ఇంటికి వచ్చి అమెను వేదిస్తుండగా అమె అతన భాద తట్టుకోలేక తన భందువుల ఇంటికి వెళ్ళి ఉండగా అక్కడకు ఇచ్చి తనతో తెచ్చుకున్న చాకుతో అమెపై దాడిచేసి అమెను తీవ్రంగా గాయపరచి అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో భాదితురాలు ముక్కు మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.కృష్ణ మోహన్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఉయ్యూరు మండలం, ఆనందపురం గ్రామంకు చెందిన ముక్కు పూర్ణ చంద్ర రావు(52)ను ది.26.01.2014న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితుడైన ఉయ్యూరు మండలం, ఆనందపురం గ్రామంకు చెందిన ముక్కు పూర్ణ చంద్ర రావు(52)పై ది.21.12.2018న నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు నిందితునకు 10 సంవత్సరాల కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఎనిమిది మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---